తెలంగాణ ప్రభుత్వము
జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయము
కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా.

పత్రికా ప్రకటన

నోటిఫికేషన్ నెం. 02 & 03/2026 Dated:--20.11.2026

విషయం:-- జాతీయ ఆరోగ్య మిషన్ (NHM) – కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా – ఒప్పంద మరియు అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన నియామకాలు మెరిట్ జాబితా ప్రకటన – అభ్యంతరాల ఆహ్వానం – గురించి.

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం పరిధిలో జాతీయ ఆరోగ్య మిషన్ (NHM) కింద ఒప్పంద మరియు అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేయనున్న పోస్టులకు సంబంధించిన మెరిట్ జాబితాను జిల్లా అధికారిక వెబ్‌సైట్ www.asifabad.telangana.gov.in నందు ప్రకటించబడును. అభ్యర్థులు వెబ్‌సైట్‌ను ఎప్పటికప్పుడు పరిశీలించవలసిందిగా సూచించడమైనది.

మెరిట్ జాబితాలో తమ పేర్లు, మార్కులు మరియు ఏవైనా అభ్యంతరాలు ఉన్న అభ్యర్థులు తమ అభ్యంతరాలను తేదీ: 21.11.2026 నుండి 23.11.2026 వరకు, ప్రభుత్వ సెలవు దినాలను మినహాయించి, పని దినాలలో స్వయంగా అభ్యర్థులు వచ్చి సవరన చేయించుకోగలరు.

అభ్యంతరాలు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం, F-25 బ్లాక్, IDOC, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా నందు సవరన చేయించుకోగలరు. నిర్దేశించిన గడువు ముగిసిన తరువాత అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోబడవు. గడువులోగా అందిన అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి
కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా.